RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 289 మంగళవారం, నవంబర్ 10, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

సొంత చెల్లినే గెంటేసిన మీరు మహిళా సంక్షేమం చేస్తారా?

కేటీఆర్‌పై సీఎం రేవంత్ ఫైర్!

ఎనుముల రేవంత్ రెడ్డి మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.



వికారాబాద్ జిల్లా : కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని హకీంపేటలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. సొంత నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని వివరిస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో మహిళలకు చేసిన అన్యాయాన్ని గుర్తు చేశారు.పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం మహిళలకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని సీఎం ఘాటుగా విమర్శించారు. కేటీఆర్ సొంత చెల్లి విషయంలో కూడా తీవ్రంగా మాట్లాడారు. ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని ఆమెను ఇంటి నుంచి గెంటేశారని ఆరోపించారు. సాధారణంగా అన్న చెల్లిని క్షమించి అక్కున చేర్చుకుంటాడు. కానీ కేటీఆర్ మాత్రం జైలు నుంచి వచ్చిన చెల్లిని కూడా బయటకు పంపించేశారని సీఎం అన్నారు.ఇలాంటి వైఖరి ఉన్నవారు మహిళల సంక్షేమం గురించి మాట్లాడటం సరికాదని స్పష్టం చేశారు .మహిళల అసలైన అభ్యున్నతి పిల్లల చదువు, వారి ఎదుగుదలలోనే ఉందని సీఎం అన్నారు.

హైదరాబాద్ లోనే కాదు ఈ నగరాల్లోనూ ఇందిరమ్మ టవర్స్..

తీపికబురు చెప్పిన డిప్యూటీ సీఎం!



హైదరాబాద్: పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేసే వరకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని నిరంతరం కొనసాగిస్తామని తెలం గాణా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి అందిస్తోందని ఆయన అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. మొదటి విడతలో 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు మంజూరయ్యాయన్నారు. ఇప్పటికే 2.25 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, మరో 1.75 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని వెల్లడించారు.ప్రతి లబ్ధిదారుడికి ఇంటి నిర్మా ణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని నేరుగా, పారదర్శకంగా అందిస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు.

ఎన్నికల వరకే రాజకీయాలు..

కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్‌తో కలిసి పనిచేస్తాం

: మంత్రి పొన్నం



హైదరాబాద్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎన్నికల తర్వాత రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, నవోదయ--కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు, మెడికల్ కాలేజీ నిర్మాణం, ఆలయాలు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు వెల్లడించారు. కరీంనగర్‌ను ఉత్తర తెలంగాణలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలబెడతామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తర్వాత వ్యక్తిగత రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రయోజనాలు, జిల్లా అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులంతా కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ జిల్లాకు అవసరమైన అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కుమార్తె పెళ్లి.. 4 లక్షల మందికి విందు, గుర్రపు స్వారీ, కుస్తీ పోటీలు.. విజేతలకు బహుమతులివేఇన్‌స్టాలో పరిచయం.. ప్రేమించి పెళ్లి.. గర్భిణి భార్యను హత్య చేసి గోదావరిలో పడేసిన కానిస్టేబుల్ అరెస్ట్ఎగువ ఆధిపత్యం.. దిగువ సంక్షోభం.. తెలుగు రాష్ట్రాల జల భవిష్యత్తు ప్రమా దంలో.. ?'జగన్ గారూ.. మా నియోజకవర్గ ఇంఛార్జ్‌ను వెంటనే మార్చేయండి'.. వైసీపీ నేత రిక్వెస్ట్ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 70 నుంచి 90 శాతం వరకు పనులు పూర్తయి వివిధ కారణాలతో మార్చేయండి'.. వైసీపీ నేత రిక్వెస్ట్ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 70 నుంచి 90 శాతం వరకు పనులు పూర్తయి వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కృషి చేస్తామని పొన్నం తెలిపారు. సింగరేణి, ఎన్టీపీసీ, గోదావరి జలసంపద వంటి వనరులు జిల్లాకు పేర్కొన్నారు.

డీపీఆర్ లేకుండానే టెండర్లా..

ఇది తుగ్లక్ పాలన కాకుంటే మరేంటి..?

: కేటీఆర్



హైదరాబాద్: మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టు అమలుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజలు లేకుండానే పబ్లిక్ హియరింగ్ నిర్వ హించారని, డీపీఆర్ సిద్ధం కాకుండానే టెండర్లు పిలిచారని ఆరోపించారు. రాష్ట్రం లో కరువు పరిస్థితులు ఉన్న సమయంలో సుందరీకరణ పేరుతో ప్రభుత్వం హడావుడి చేస్తోం దని విమర్శించారు. ప్రాజెక్టు అమలులో పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, సమగ్ర ప్రణాళికపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం మూసీ సుందరీకరణను ప్రతిష్మాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రాజెక్టు అమలు తీరుపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఎలాంటి ముందుచూపు లేకుండా, ప్రజలకు నష్టం జరిగేలా చర్యలు ఉంటున్నాయని ఆరోపిస్తున్నారు. తాజాగా.. మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టు అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రాజెక్టుకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన తీరుతోపాటు, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం కాకుండానే టెండర్లు పిలవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.

భారీ లావాదేవీలపై నిఘా పెట్టాలి..

సైబర్ నేరాలపై సీపీ సజ్జనార్ హెచ్చరిక



హైదరాబాద్: 'నగరంలో ఏఐ ఆధారిత సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో.. బ్యాం కులు, క్విక్ కామర్స్, మొ బిలిటీ సంస్థలు, సైబర్ భద్రతా వ్యవస్థలను బలోపేతం చేసు కోవాలి. థర్డ్ పార్టీ మా డ్యూళ్లు , ఏపీఐ సేవలకు కూడా పటి ష్ఠమైన భద్రత కల్పిం చుకోవాలి. పాత సాఫ్ట్‌వేర్లు, భద్రతా లోపాలు, కస్టమర్ పోర్ట ళ్లను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. ఏఐ ఏజెంట్ల సాయంతో నెట్‌వర్క్ లోపాలను గుర్తించి మ్యూల్ ఖాతాల్లోకి కోట్ల రూపాయలను హ్యాకర్లు మళ్లిస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా.. వినియోగంలో లేని పాత ఏపీఐలను తొలగించి, సాఫ్ట్‌వేర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం ఉత్తమం. భారీ లావాదేవీలపై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలి. కేవైసీ తనిఖీలను తప్పనిసరిగా ఉన్నతా ధికారుల అనుమతితోనే చేయాలి' అని సీపీ ఆదేశాలు జారీ చేశారు.

కేసీఆర్ బిగ్ స్కెచ్

హరీష్, కేటీఆర్ కు కొత్త బాధ్యతలు..!!



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుం టున్నాయి. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి మూడేళ్ల కాలం పూర్తి అవుతోంది. దీంతో... వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలు కొత్త వ్యూహాలతో సిద్ధం అవుతున్నాయి. తిరిగి అధికారం నిలబెట్టుకోవటమే లక్ష్యంగా రేవంత్ నిర్ణయాల దిశగా కసరత్తు చేస్తున్నారు. తామే అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్, బీజేపీ ధీమా వ్యక్తం చేస్తు న్నాయి. ఇదే సమయంలో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ కీలక మంత్రాంగం నిర్వహిస్తున్నారు. కీలక నిర్ణయాలు తీసుకు ంటున్నారు.తెలంగాణలో ఎన్నికల రాజకీ యం మొదలు అవుతోంది. రేవంత్ ప్రభుత్వం మాదేళ్లు పూర్తి చేసుకో వటంతో.. మిగిలిన రెండేళ్ల కాలంలో ఓటర్లను ఆకట్టుకునే నిర్ణయాల పైన కసరత్తు చేస్తున్నారు. పెండింగ్ లో ఉన్న హామీల అమలు పైన వరుసగా సమీక్షలు కొనసాగుతున్నాయి. రాజకీయంగా నూ పార్టీ పరంగా తీసుకోవాల్సిన నిర్ణయాలతో సిద్ధం అవుతున్నారు. మంత్రివర్గంలోనూ త్వరలో మార్పులు ఉంటాయని చెబుతున్నారు.

ఇరాన్‌పై మళ్లీ యుద్ధం..

అత్యంత అసంభవం

: ట్రంప్



అమెరికా: ఇరాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో మరోసారి యు ద్ధం చేయాల్సిన పరిస్థితి తలెత్తే అవకా శాలు అత్యంత తక్కువ అని అన్నారు. అయితే.. ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలు, హోర్ముజ్ జలసంధిని మళ్లీ తెరిచే అంశాలపై గట్టి ఒప్పం దం కుదరాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ డీల్‌కు ఇరాన్ అంగీకరించకపోతే తాము మరోసారి సైనిక దాడులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.పశ్చిమాసియాలో అమెరికా 3 విమాన వాహక యుద్ధనౌకలను మోహరించిందని, అవి పూర్తిస్థాయిలో పోరాటానికి సిద్ధంగా ఉన్నాయని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, వంతెనలు సహా కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా గుర్తించినట్లు వెల్లడించారు. అయితే.. వాటిని ధ్వంసం చేస్తే పునర్నిర్మాణానికి పదేళ్ల సమయం పట్టొచ్చని, అందుకే అలాంటి చర్యలు తీసుకోవడం తనకిష్టం లేదని పేర్కొన్నారు.

అనంతపురంలో ఓడిపోవడానికి అవకాశమే లేదు, కానీ...

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు



అమరావతి : ఏపీలోని జరిగిన మున్సిపల్, జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లో టీడీపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి భారీ విజయం సాధిం చింది. అయితే, అనంతపురం కార్పొరేషన్, గిరిజన ప్రాంతాల్లోని ఎంపీటీసీ, జెడ్పీటీసీ సీట్లలో మాత్రం కూటమి పార్టీలకు వ్యతిరేక ఫలితాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సోమవారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురంలో వచ్చిన ఫలితంపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.స్థానిక ఎన్నికల ఫలితాలపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఅ మరావతిలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించారని, ఇందుకు రాష్ట్ర ప్రజలందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని అన్నారు. "ఎన్నికలు వచ్చినా తుఫాన్లలో ప్రజల కష్టాల వైపే మొగ్గు చూపి కష్టించి పనిచేశాం.. దీనిని ప్రజలు గమనించారు.. రెండున్నర ఏళ్ల పాలనలో అభివృద్ధికి దక్కిన ఆమోదం ఇది... సుపరిపాలనకు దక్కిన గౌరవం ఇది... వర్గాలు, పట్టణాలు, పల్లెలు ఇలా ఎక్కడైనా ప్రజల ఆలోచనా విధానం ఒకేలా ఎన్నికల ఫలితాలు వచ్చాయి... " అని వ్యాఖ్యానించారు. 2024 సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్డీఏ బలం పుంజుకుందని చెప్పారు. పట్టణాలు, పరిషత్ ఎన్నికల్లో కూటమి మొత్తంగా 58.9 ఓట్ల శాతాన్ని సాధించిందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా తిరుగులేని విజయం సాధించినప్పటికీ.. ఒకట్రెండు ప్రాంతాల్లో ప్రతికూల ఫలితాలు వచ్చాయని, వాటిని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా అనంతపురంలో కూటమి ఓడిపోయే అవకాశమే లేదు కానీ, అక్కడ ఓటమి ఎదురుకావడంపై సమగ్రంగా సమీక్షిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దీనిపై లోతైన విశ్లేషణ జరుపుతామని, వాస్తవాలను ఆధారంగా అక్కడ ఓటమికి గల కారణాలను పరిశీలించి అవసరమైతే కఠిన నిర్ణయాలు తీసుకుంటామని టీడీపీ అధినేత స్పష్టం చేశారు.

మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం -- మాదారం గ్రామం

■ కాలు కోల్పోయిన బాధితుడికి స్కూటీ అందించిన గ్రామస్థులు

■ గతంలో కూడా ఇలాంటి సహాయం చేసిన గ్రామస్తులు



పరిగి, నవంబర్ 10 (తెలంగాణ డైలీ న్యూస్):

మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం మాదారం గ్రామస్తులు కాలు కోల్పోయిన బాధితుడికి స్కూటీని బహుకరించిన గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం గ్రామం మానవత్వానికి, గ్రామ సమైక్యతకు సరికొత్త నిదర్శనంగా నిలిచింది. కష్టాల్లో ఉన్న ఒక గ్రామస్థుడికి కొండంత అండగా నిలిచి చుట్టుపక్కల మండలాలకు, గ్రామాల కు ఆదర్శంగా నిలిచారు.మాదారం గ్రామానికి చెందిన గాండ్ల ఈశ్వరయ్య అనుకోని అనారోగ్య కారణాల వల్ల తన ఒక కాలును తొలగించుకోవాల్సిన దురదృష్టకర పరిస్థితి ఏర్పడింది. కాలు కోల్పోయిన నాటి నుండి ఆయన తీవ్ర శారీరక, మానసిక వేదన కు గురికావడమే కాకుండా, కనీస రాకపోకలు సాగించలేక, జీవనోపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆయన పడుతున్న అవస్థలను ప్రత్యక్షంగా చూసి చలించిపోయిన మా దారం గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆపన్నహస్తం అందిం చేందుకు ముందుకు వచ్చారు.గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్య దర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులందరూ ఏకతాటిపైకి వచ్చి చందాలు సేకరించారు. అలా సేకరించిన ఆర్థిక సహాయంతో ఈశ్వరయ్య నిత్య జీవితం లో స్వతంత్రంగా తిరిగేందుకు, తన జీవనోపాధిని కొనసా గించేందుకు వీలుగా ఒక స్కూటీని కొనుగోలు చేసి ఆయనకు అందజేశారు.

– ఆపదలో ఉన్నవారికి సేవ చేయడం కన్నా మించింది ఏది లేదు.. గ్రామస్తులు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఒకరి కష్టాన్ని మన కష్టంగా భావించి, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం కంటే మించిన గొప్ప సేవ మరొకటి లేదు. నేటి సమాజంలో సొంత బంధువులే పట్టించుకోని పరిస్థితులు దాపురిస్తున్న వేళ, మాదారం గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎంతో ఉదార మనస్సుతో ముందుకు వచ్చి ఒక బాధితుడి జీవితంలో వెలుగులు నింపడం ఎంతో అభినందనీయం. ఈ గ్రామంలో ఉన్న సామ రస్యం, మానవత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం" అని ఆయన కొనియాడారు.

– గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపిన – గ్రామ సర్పంచ్ బోయిని రాములు

అనంతరం ఈశ్వరయ్యకు అండగా నిలిచి ఆర్థిక సాయం అందించిన ప్రతీ ఒక్కరికీ ఆయన పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపిన వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు బోయిని రాములు, మాదారం గ్రామంలో గతంలో కూడా ఎవరికి ఏ కష్టం వచ్చినా లేదా నష్టం జరిగినా ఊరంతా ఒక్కటై సహాయ సహకారాలు అందించడం పరిపాటిగా మారింది. నిరంతరం ఒకరికొకరు ఆపదలో అండగా నిలుస్తూ చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం మాదారం గ్రామస్తులేనని పరిసరా ప్రాంతాల ప్రజలు విశేషంగా చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లాభసాటి వ్యవసాయానికి నాణ్యమైన విత్తన రకాలే కీలకం

■ హకీంపేట్-కొడంగల్‌లో ఘనంగా 'మెగా రైతు మేళా'

■ రైతులకు దిశానిర్దేశం చేసిన శాస్త్రవేత్తలు, అక్షయ్ సాయి సీడ్స్ ప్రతినిధులు



కొడంగల్, నవంబర్ 10 (తెలంగాణ డైలీ న్యూస్) :

రైతుల ఆర్థికాభివృద్ధికి, వ్యవసాయ రంగంలో నూతన ప్రోత్సాహానికి ప్రభుత్వం చేపడుతున్న రైతు మేళాలు ఎంతో స్ఫూర్తిదాయకమని 'అక్షయ్ సాయి సీడ్స్' (హైదరాబాద్) ప్రతినిధులు పేర్కొన్నారు. హకీంపేట్ – కొడంగల్ పరిధిలో శనివారం ఘనంగా నిర్వహించిన "మెగా రైతు మేళా" కార్యక్రమంలో స్థానిక రైతులు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు విత్తన కంపెనీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా అక్షయ్ సాయి సీడ్స్ ప్రతినిధులు మాట్లాడుతూ... "రైతులు సాంప్రదాయ పంటల విధానం నుంచి బయటకు వచ్చి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చే ఆధునిక విత్తన వంగడాలను ఎంచుకోవాలి. వాతావరణ మార్పులను తట్టుకుని నిలబడే రకాలను సాగు చేయడం ద్వారానే వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చు" అని సలహా ఇచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి అవగాహన వేదికలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆధునిక సాగు పద్ధతులు పాటించాలి: వ్యవసాయ అధికారులు

కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు చేశారు. "ప్రస్తుత కాలంలో శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అందించే సాంకేతిక సలహాలు పాటిస్తూ పంటలు సాగు చేయాలి. చీడపీడల నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతులు అవలంబిస్తూ, అధిక దిగుబడి ఇచ్చే నాణ్యమైన వంగడాలను ఎంపిక చేసుకుంటే ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చు" అని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సైంటిస్ట్ సుధారాణి, సైంటిస్ట్ యమున, సైంటిస్ట్ కో-ఆర్డినేటర్ ఉమా రాజ్ శేఖర్, ప్రముఖ శాస్త్రవేత్తలు భారతి, స్వాతి, అక్షయ్ సాయి సీడ్స్ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది మరియు పరిసర ప్రాంతాల రైతులు విశేషంగా పాల్గొన్నారు.

నారాయణపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల అక్రమాలు.

■ సొంత' మనుషులకు ఇళ్లు కేటాయిస్తూ..పేదలకు మొండిచేయి..

■ ఇందిరమ్మ ఇళ్ల అక్రమాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుగుబాటు

■ అర్హులకు అన్యాయం చేస్తే కలెక్టరేట్ ముట్టడిస్తాం...

■ నారాయణపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి గోపాల్



పరిగి, నవంబర్ 10 (తెలంగాణ డైలీ న్యూస్) :

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో భారీ అక్రమాలు నాయకులు తమ అనుచరులకు ఇంద్రమ్మ ఇల్లు కేటాయిస్తూ నిజమైన అర్హు లకు అన్యాయం చేస్తున్నారంటూ అధికార కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తీవ్ర ఆరోపణలు చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం నారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటా యింపు ప్రక్రియపై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. గ్రామంలో అర్హులైన నిరుపేదలకు కాకుండా ధనికులకు, భూస్వాములకు ఇళ్లను కేటాయిస్తూ భారీగా అక్రమాలకు పాల్పడుతున్నా రంటూ నారాయణపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి గోపాల్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ?ఈ సందర్భంగా దాసరి గోపాల్ మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న పరిణామాలపై ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను స్వయంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తు న్నాను. కానీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుకు సంబంధించి కనీస సమాచారం కూడా నాకు ఇవ్వకుండా కొందరు నాయకులు ఒంటెద్దు పోకడలు పోతున్నారు. పార్టీ నియమావళిని, స్థానిక నాయకత్వా

– బాధితులకు తీరని అన్యాయం

మొదటి విడత (ఫస్ట్ లిస్ట్)లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందుల వల్లనో, లేదా కుటుంబ సమస్యల కారణంగానో నిర్మాణం ప్రారంభించడంలో కొంత ఆలస్యం చేశారు. అయితే, వారి సమస్యలను అర్థం చేసుకోకుండా, కనీస సమయం ఇవ్వకుండా కొందరు స్థానిక నాయకులు, అధికారులు, కుమ్మక్కై ఆ ఇళ్లను వెంటనే రద్దు చేశారు. అలా రద్దు చేసిన ఇళ్లను తమ అనుచరులకు, సొంత మనుషులకు కట్టబెడుతూ నిరుపేదలను నట్టేట ముంచుతున్నారు. ఇల్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్న నిజమైన అర్హులకు ఇక్కడ తీరని అన్యాయం జరుగుతోంది.

– నాయకులు తీరు మార్చుకోవాలి...

గ్రామంలో కొందరు కాంగ్రెస్ నాయకులు 'అంతా మేమే, మాదే రాజ్యం' అంటూ విర్రవీగుతున్నారు. ప్రజలకు, పార్టీకి సమాధానం చెప్పాల్సిన బాధ్యతను మరిచిపోయి అహంకారంతో ప్రవర్తిస్తు న్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని నిజమైన పేదల హక్కులను కాలరాస్తూ, తమ వర్గానికి మాత్రమే ప్రయోజనం చేకూర్చుకోవాలని చూస్తున్నారు. ఇలాంటి అక్రమాలను, విర్రవీగుతున్న నాయకుల వైఖరిని మేము ఎంతమాత్రం సహించేది లేదన్నారు.

– కలెక్టరేట్ ముట్టడికి హెచ్చరిక

ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు నిజమైన పేదలకు చేరాలన్నదే మా ముఖ్య ఉద్దేశం. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే వెంటనే జోక్యం చేసుకుని స్పందించాలి. నారాయణపూర్ గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై సమగ్ర విచారణ జరిపించి, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు దక్కేలా వెంటనే చర్యలు తీసుకోవాలి. ఒకవేళ ఎమ్మెల్యే అధి కారులు స్పందించకపోతే, ఇల్లు లేక అన్యాయానికి గురైన నిరు పేద లందరినీ సమీకరించి వికారాబాద్ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామన్నారు కలెక్టర్ కూడా స్పందించకపోతే అదే కలెక్టరేట్ ఎదుట నిరసన చేపడతామని దాసరి గోపాల్ స్పష్టం చేశారు.

కొలిక్కి వచ్చిన ఎస్ఐఆర్ ప్రక్రియ - రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల ఓట్లు తగ్గే అవకాశం!



రాష్ట్రవ్యాప్తంగా సుమారు 91.10 లక్షల మంది నోటీసులకు స్పందించి డాక్యుమెంట్లు సమర్పించి ఓటును కాపాడుకున్నారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ దాదాపు కొలిక్కి వచ్చింది. సుమారు మరో 25వేల నోటీసులపైనే విచారణ పెండింగులో ఉంది. ఇప్పటి వరకు 2,61,74,795 ఓట్ల తుది జాబితాకు ఆమోదం లభించింది. సుమారు 70లక్షల ఓట్లు తగ్గే అవకాశం కనిపిస్తోంది. ముసాయిదా జాబితాలో పేరు లేని అర్హులుంటే ఇప్పటికైనా దరఖాస్తు చేసుకొనేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది.విచారణలో ఉన్నది 25వేల నోటీసులేరాష్ట్రంలో ఓటర్ల సంఖ్య సుమారు 2.70 కోట్ల వరకు తేలే అవకాశం కనిపిస్తోంది. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ దాదాపు చివరిదశకు చేరింది. సుమారు మరో 25వేల నోటీసులపై విచారణ మాత్రమే పెండింగులో ఉంది. ఇప్పటి వరకు 2,61,74,795 ఓట్లు తుది జాబితా కోసం ఓకే అయ్యాయి. గత షెడ్యూలు ప్రకారం ఇవాళే తుది జాబితా ప్రకటించాల్సి ఉండగా కేంద్ర ఎన్నికల కమిషన్ ఈనెల 30 వరకు పొడిగించింది.ఎస్ఐఆర్ ప్రారంభం కాకముందు జాబితా ప్రకారం రాష్ట్రంలో 3,38,26,448 ఓటర్లు ఉన్నారు. జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు జరిపిన ఎన్యుమరేషన్ ప్రక్రియలో 2,64,73,616 మంది మాత్రమే స్పందించారు. ఎన్యుమరేషన్ ఫారాలు ఇవ్వని వారి పేర్లను తొలగించి ముసాయిదా ఓటర్ల జాబితాను ఆగస్టు 17న ఎన్నికల కమిషన్ ప్రకటించింది.45 లక్షలకు పైగా అడ్రస్ మారారురాష్ట్రంలో ఎన్యుమరేషన్ దశలోనే 73,39,235 ఓట్లు తగ్గిపోయాయి. అందులో మరణించిన వారి సంఖ్య 9,22,229. ఇళ్లు షిఫ్ట్ అయిన వారు 45,18,963 మంది ఉన్నారని, మరో 11,25,546 మంది అసలు అందుబాటులోనే లేరని, 6,70,203 మంది మరో చోట ఓటు నమోదు చేసుకున్నారని సీఈవో కార్యాలయం ప్రకటించింది. వారు కాకుండా 2002 జాబితాతో మ్యాపింగ్ కాని వారితో పాటు వివరాల్లో తేడా ఉన్న 92,88,181 ఓటర్లకు నోటీసులు ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 32,36,659 ఓటర్ల పేర్లు 2002లో ఎస్ఐఆర్‌లో లేవని, మరో 60,50,918 ఓటర్లను అనామలిస్ కేటగిరిలో ప్రకటించారు.క్యూర్?లోనే 40 లక్షల మంది ఓట్లు కాపాడుకున్నారునోటీసుల జాబితాలో ఉన్న వారు కాకుండా మిగిలిన 1,70,65,846 ఓటర్లే పూర్తి సేఫ్ జోన్‌లో ఉన్నారు. ఆ తర్వాత అభ్యంతరాల సమయంలో 4,88,417 మంది మళ్లీ ఓటు కోసం ఫారం 6 సమర్పించారు. నోటీసులు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ దాదాపు ముగింపు దశకు వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 91.10 లక్షల మంది డాక్యుమెంట్లు సమర్పించి ఓటు కాపాడుకున్నారు. హైదరాబాద్ క్యూర్ పరిధిలోనే సుమారు 40 లక్షల మంది ఓటును పదిలపరచుకున్నారు. నోటీసుల జాబితాలోని సుమారు 54 వేల ఓటర్లను అనర్హులుగా గుర్తించి తొలగించాలని నిర్ణయించారు. వారిలో ఎక్కువగా మరో చోట ఓటు ఉన్న వారేనని అధికారులు తెలిపారు.జాబితా ప్రకటించినా దరఖాస్తుకు అవకాశంఎస్ఐఆర్‌లో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 70 లక్షల ఓట్లు తగ్గే అవకాశం కనిపిస్తోంది. డ్రాఫ్ట్ లేని అర్హులు ఇప్పటికైనా దరఖాస్తు చేసుకొనేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ మరో అవకాశం ఇచ్చింది. ఈనెల 26 వరకు నోటీసులు, అభ్యంతరాలు, కొత్త దరఖాస్తుల క్లియర్‌కు గడువు ఉంది. ఈనెల 30న తుది జాబితా ప్రకటించనున్నారు. తుది జాబితా ప్రకటించిన తర్వాత కూడా అర్హులైన ఓటర్లు తమ పేరు లేకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని సీఈవో కార్యాలయం తెలిపింది.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి.

వనపర్తి నవంబర్ 9

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, వినతులను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు.వనపర్తి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ప్రజల నుంచి అర్జీలు, వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ.. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి, తీసుకున్న చర్యల వివరాలను సంబంధిత ఫిర్యాదుదారులకు తెలియజేయడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.తమ శాఖ



పరిధిలో లేని ఫిర్యాదులను సంబంధిత శాఖలకు లేఖ ద్వారా పంపించాలని తెలిపారు.పరిష్కరించలేని అంశాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని లేదా నిబంధనల ప్రకారం ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో ఫిర్యాదుదారులకు స్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు. అర్జీలను తమ వద్ద పెండింగ్‌లో ఉంచుకోవద్దని ఆదేశించారు.అలాగే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి ప్రజావాణి ద్వారా వచ్చిన పెండింగ్ అర్జీలను సైతం ప్రాధాన్యతతో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన జిల్లా ప్రజావాణిలో మొత్తం 18 దరఖాస్తులు రాగా, ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఒక దరఖాస్తు అందింది.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రామ్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెగా రైతు మేళాకు శ్రీరంగాపూర్ మండల రైతులు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో హకీంపేటకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు, రైతులు....



శ్రీరంగాపూర్, నవంబర్ 9 తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట గ్రామంలో నిర్వహిస్తున్న మెగా రైతు మేళా అండ్ ఇండస్ట్రియల్ ఎక్స్‌పో--2026 కార్యక్రమానికి శ్రీరంగాపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో శ్రీరంగాపూర్ మండల పట్టణ అధ్యక్షుడు కుమ్మరి గోవింద్ ఆధ్వర్యంలో మండలంలోని రైతులు, కాంగ్రెస్ నాయకులు హకీంపేటకు బయలుదేరారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఠమోని రామచంద్రయ్య యాదవ్, బహుజన రమేష్, రామరాజు, బీఎల్ఏ కాలమ్మార్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ కళ్యాణి, కారి కాజా తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంట్లో ఘనంగా దీపావళి సంబరాలు.

- **నిరుపేద కుటుంబం సొంతింటి కల సాకారం**
- **లబ్ధిదారుల కుటుంబంతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**



పెద్దమందడి నవంబర్ 9

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృషితో అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మించి అందిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంట్లో లబ్ధిదారుల కుటుంబం నిర్వహించిన దీపావళి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులతో కలిసి పండుగ సంబరాలను జరుపుకున్నారు. నూతన గృహంలో దీపాల వెలుగుల మధ్య కుటుంబ సభ్యుల ఆనందాన్ని పంచుకుంటూ వారికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరుతున్నాయని, ఇందిరమ్మ ఇళ్లు అందుకు నిదర్శనమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర్య గంగమ్మ రవి, ఉప సర్పంచ్ ఉషన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పల్లె సత్యనారాయణ, కుమారి బాలస్వామి, మద్దెలలోని బుచ్చన్న, రాధాకృష్ణ ఐ, ప్రవీణ్ రెడ్డి, గట్టు రాజశేఖర్, ఆవుల రాజు, ఎస్. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్రలో పాల్గొన్న ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ



కొడంగల్ :కొడంగల్ నియోజకవర్గంలో తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్రలో ఎంపీ డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రారంభం: పోలేపల్లి దేవాలయం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పాదయాత్రను ప్రారంభించారు.భాగస్వామ్యం: ఈ యాత్రలో తెలంగాణ రాష్ట్ర ఎంపీల పోరం కన్వీనర్, నాగర్ కర్నూల్ ఎంపీ, పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి మరియు అచ్చంపేట ఎమ్మెల్యే, పీసీసీ ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యమంత్రితో కలిసి అడుగులు వేశారు.లక్ష్యం: ప్రజా సంక్షేమం, అభివృద్ధి, ప్రజా పాలన ధ్యేయంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలతో మమేకమయ్యారు."ప్రజల కోసం ప్రయాణం... అభివృద్ధి కోసం అడుగులు..." అనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ రెడ్డి నీచమైన పాలన.

- **రేవంత్ జన్మదినానికి రూ. 150 కోట్లు ప్రజాధనం వృథా..**
- **పరామర్శకు వెళ్తే అరెస్టా? మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**
- **పోలీసుల అణచివేతపై మండిపడ్డ కొప్పుల మహేష్ రెడ్డి**







పరిగి, నవంబర్ 10 (తెలంగాణ డైలీ న్యూస్):

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన ప్రజాస్వామ్య బద్ధంగా కాకుండా, పూర్తిగా కక్షసాధింపు చర్యలు నియంతృత్వ ధోరణితో సాగుతోందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కోస్గి మండలంలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు హాజరై, ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న ఆయనను పరిగి సమీపంలో పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకోవడంపై రాజకీయ వర్గాలలో తీవ్ర దుమారం రేగింది. ?ఈ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ పరిగి మాజీ శాసనసభ్యుడు కొప్పుల మహేష్ రెడ్డితో కలిసి పట్నం నరేందర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తీరుపై బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ?ఈ సందర్భంగా పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. "మూడేళ్లలో ప్రజలకు ఎంతో మంచి పరిపాలన అందిస్తున్నామని గొప్పలు చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఓ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ కార్యకర్త మరణిస్తే అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళ్తున్న నన్ను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం?" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మంచి పాలన అందిస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వానికి, ప్రతిపక్ష నేతల రాక చూసి ఎందుకంత భయమని నిలదీశారు. రాజ్యాంగబద్ధంగా పరామర్శలకు వెళ్లే కనీస హక్కును కూడా కాలరాస్తూ, పోలీసులను అడ్డం పెట్టుకుని అణచివేత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల కోసం ఏకంగా రూ. 150 కోట్లు ఖర్చుపెట్టి ప్రజాధనాన్ని విచ్చలవిడిగా వృథా చేశారని పట్నం నరేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. పేదల సంక్షేమాన్ని గాలికొదిలి, కేవలం ప్రచార ఆర్భాటాలకే కోట్లు ఖర్చుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ పాలన, కక్షసాధింపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, పనిచేస్తుందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, తీవ్ర శైల మండిపడ్డారు. ఈ సమావేశంలో మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. కొడంగల్ నియోజక వర్గంలో వందల కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు.. ఒక కార్యకర్త మరణిస్తే పరామర్శించడానికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యేను ఎందుకు అడ్డుకుంటు న్నారని నిలదీశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతోందని, ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఈ నీచమైన పాలనను, అణచివేత ధోరణులను ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ శ్రేణులు ఎలాంటి బెదిరింపులకు భయపడేది లేదని, ప్రజాక్షేత్రంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ?ఈ కార్యక్రమంలో పరిగి ప్రాంత బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం చేపట్టింది రైతు మేళా సభ కాదు...

రైతులు లేని సభ...

- **ముఖ్యమంత్రి సభకు మొహం చాటేసిన రైతులు...**
- **రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సభ**
- **బస్సు పంపినా సభకు వెళ్లలేని రైతులు, ప్రజలు...**
- **రేవంత్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత**
- **సీఎం బర్త్‌డే వేడుకలకు 150 కోట్ల ప్రజాధనం వృధా**
- **పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తీవ్ర ధ్వజం**



పరిగి, నవంబర్ 10 (తెలంగాణ డైలీ న్యూస్) :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో చేపట్టిన సభ 'రైతు మేళా'లా లేదని, అది కేవలం 'పోలీసుల మేళా', కాంగ్రెస్ కార్యకర్తల సభలా మాత్రమే సాగిందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిపై సంచలన విమర్శలు చేశారు. రైతు మేళా అని పేరు పెట్టినప్పుడు ఆ సభలో స్వచ్ఛందంగా రైతులు మాత్రమే భాగస్వాములు కావాలని, కానీ రేవంత్ రెడ్డి నిర్వహించిన సభలో రైతులు ఎవరూ కనిపించలేదని మహేష్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ జిల్లాల నుండి కోడంగల్‌కు తరలించిన వేలాది మంది పోలీసులతోనే సభను మమ అనిపించారని విమర్శించారు. ఒక ముఖ్యమంత్రి చేపట్టిన రైతు సభలో రైతులే లేకపోవడం, కేవలం అధికారులతోను, పోలీసులతోను సభలు నిర్వహించుకోవడం రాజకీయ చరిత్రలోనే ఇదే మొదటిసారి అని, ఇది అత్యంత సిగ్గుమాలిన చర్య అని ధ్వజమెత్తారు.

– ఖాళీగా వెళ్లిన బస్సులు... జనం తిరస్కరించిన ప్రభుత్వం

రైతు మేళా పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామానికి బస్సులు పంపి జనాలను సభకు తరలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సర్వశక్తులూ ఒడ్డిందని మహేష్ రెడ్డి తెలిపారు. సాధారణంగా ఒక్కో బస్సులో 50 నుండి 60 మంది వెళ్లాల్సి ఉండగా, ముఖ్యమంత్రి పెట్టిన ఈ రైతు మేళా సభకు మాత్రం ఏ ఒక్క బస్సులో కూడా 10 నుండి 15 మందికి మించి జనాలు ఎక్కలేదని వివరించారు. ప్రజలను, రైతులను ఎంతగా ఆకర్షించాలని చూసినా, కాంగ్రెస్ ప్రభుత్వంపై విసుగు చెందిన జనం ఈ సభకు వెళ్లేందుకు ఏమాత్రం మొగ్గు చూపలేదని, ఇది ఈ ప్రభుత్వ వైఫల్యానికి స్పష్టమైన నిదర్శనమని అన్నారు.

– రైతు సంక్షేమాన్ని తుంగలో తొక్కిన రేవంత్ సర్కార్

ప్రభుత్వం రైతులకు నిజంగా మేలు చేసి ఉంటే, సభకు బస్సులు పెట్టకపోయినా రైతులే స్వచ్ఛందంగా తరలివచ్చేవారని మహేష్ రెడ్డి స్పష్టం చేశారు. గత మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో రైతులకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. అటు సాగునీరు లేక, ఇటు సమయానికి కరెంటు అందక రైతులు తీవ్ర తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ?గతంలో అమలులో ఉన్న రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని, రైతు బీమా పథకాన్ని పూర్తిగా పక్కన పడేసిందని,?నెరవేరుస్తుందనుకున్న రైతు రుణమాఫీకి సైతం ఎగ్గొట్టి రైతులను ఘోరంగా మోసం చేసిందని మండిపడ్డారు. ఏ రాష్ట్రంలో నూ లేని విచిత్రమైన, వ్యతిరేక విధానాలను తెలంగాణలో తీసుకువచ్చి ముఖ్యమంత్రి స్వయంగా ప్రచారం చేసుకుంటుండటంతో, గ్రామగ్రామాన రైతులు రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు.

– రూ. 150 కోట్ల ప్రజాధనం వృథా!

కొడంగల్‌లో మూడు రోజుల పర్యటన పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన జన్మదిన వేడుకల కోసం సుమారు రూ. 150 కోట్ల ప్రజాధనాన్ని నీళ్లలా వృథా చేశారని మహేష్ రెడ్డి తీవ్రంగా ఆక్షేపించారు. ప్రజాధనాన్ని తన సొంత స్వలాభం మరియు రాజ కీయ ప్రచారం కోసం ఉపయోగించు కోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నిధులన్నీ కేవలం కొడంగల్ నియో జకవర్గానికే కేటాయిస్తారా? వికారాబాద్ జిల్లాలోని మిగతా మూ డు నియోజకవర్గాలకు నిధులు ఇవ్వరా ప్రభుత్వాన్ని నిలదీశారు.

– పరిగి ఎమ్మెల్యే తీరుపై తీవ్ర ఆగ్రహం...

ముఖ్యమంత్రి తన సొంత ప్రయోజనాల కోసం పరిగి నియోజకవర్గం మీదుగా వికారాబాద్ మరియు షాద్‌నగర్ 4-లైన్ల రహదారులను వేయించుకుంటుంటే, ఇక్కడి పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే మాత్రం ఆ రోడ్లన్నీ తన ఘనతేనని డబ్బాలు కొట్టుకోవడం విడ్డూరంగా ఉందని మహేష్ రెడ్డి ఎద్దేవా చేశారు. పరిగి నియోజకవర్గానికి కొత్తగా తెచ్చిన నిధులు ఏవి? జరిపిన పనులు ఏవి? అని ప్రశ్నించారు. ఈ మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో పరిగి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమైనా ఉందా అంటే అది కేవలం 'గుండు సున్నా' మాత్రమేనని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు ఆర్భాటపు ప్రచారాలు ఆపి, రైతులకు చేసిన అన్యాయానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు.. జిల్లా కలెక్టర్‌కు 6 నెలల జైలు శిక్ష

రంగారెడ్డి :రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి 6 నెలల జైలు శిక్ష రూ.2 వేల జరిమానా విధించిన హైకోర్టుకోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు నిర్ధారణ60 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని గతంలో ఆదేశం గడువు దాటినా స్పందించకపోవడంతో కలెక్టర్‌పై చర్యలు కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన కేసులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి తెలంగాణ హైకోర్టు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధించింది. రూ.2 వేల జరిమానా కూడా చెల్లించాలని ఆదేశిం చింది. జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాస నం ఈ మేరకు తీర్పు వెలువరించింది. అయితే అప్పీలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ శిక్ష అమలును నాలుగు వారాల పాటు నిలి పివేసింది.రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఏ ప్రకారం నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న కొన్ని ప్లాట్లను తొలగించాలంటూ బాధితు లు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. వారి వినతిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని



2025 ఆగస్టులో కలెక్టర్‌ను కోర్టు ఆదేశించింది. 60 రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.అయితే గడువు ముగిసినా కలెక్ట ర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో బాధి తులు 2025 అక్టోబరు 15న కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఆ తర్వాతే అధికా రులు స్పందించారు. బాధితులకు నోటీసులు జారీ చేసి, 2026 ఫిబ్రవరి 26న వారి వినతిని తిరస్కరించారు. అనంతరం జులై 8న మరోసారి తిరస్కరణ ఉత్తర్వులు ఇచ్చారు.కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైన తర్వాతే అధికారులు స్పందించడం, కోర్టు ఆదేశించిన గడువులోగా నిర్ణయం తీసుకో కపోవడంపై దస్పష్టం చేసింది. అయితే గడువు ముగిసినా కలెక్ట ర్ ఆసనం తీవ్ర అసం తృప్తి వ్యక్తం చేసింది. ఉద్దేశ పూర్వకంగానే కలెక్టర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని నిర్ధారించింది. ఐఏఎస్ స్థాయి అధి కారి న్యాయస్థానం ఆదేశాలను నిర్లక్ష్యం చేయడం సమర్థనీయం కాదని స్పష్టం చేస్తూ ఆరు నెలల జైలు శిక్ష విధించింది.

తెలంగాణలో జనగణన-2027 తేదీలు ఖరారు.. జనవరి 25 నుంచి ఇంటింటి సర్వే



హైదరాబాద్, నవంబర్ 11:
రాష్ట్రంలో జనగణన -2027కు తెలంగాణ ప్రభుత్వం తేదీలు ఖరారు చేసింది. అందుకు సంబంధించిన జీఓ ఎంఎస్ నెం.155ను సోమవారం ప్రభుత్వం జారీ చేసింది. జనవరి 25వ తేదీ నుంచి ఇంటింటి జనాభా లెక్కల సేకరణ చేపడతారు. ఫిబ్రవరి 28 వరకు ఈ జనగణన ప్రక్రియ కొనసాగుతోంది. అయితే జనవరి 10 నుంచి 24వ తేదీ వరకు స్వీయ జనగణనకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.ప్రజలే స్వయంగా వివరాలు నమోదు చేసుకునేందుకు ఈ వెసులుబాటు కల్పించింది. ఇక మార్చి 1 నుంచి 5వ తేదీ వరకు రివిజనల్ రౌండ్ చేపట్టనుంది. 2027 మార్చి 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటలు ప్రామాణిక తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ గెజిట్‌లో ప్రభుత్వం పున: ప్రచురించింది.

భాగ్యలక్ష్మి అమ్మవారి వెండి నాణేల కోసం పోటెత్తిన భక్తులు



హైదరాబాద్, నవంబరు : భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద భక్తుల రద్దీ కొనసాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి ప్రజలు తరలివస్తున్నారు. చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయంలో 7 గంటలకు ఖజానా పంపిణీని ప్రారంభించారు. ఈ మేరకు ఆలయ కమిటీ ఓ ప్రకటన విడుదల చేసింది. నాలుగు క్యూ లైన్లు ఏర్పాటు చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి వెండి కాయిన్స్ పంపిణీ చేస్తున్నారు.గుల్జార్ హౌస్ 500 మీటర్ల వరకు భక్తుల క్యూ లైన్స్ కిక్కిరిశాయి. ఈ క్రమంలో చార్మినార్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. అమ్మవారి కాయిన్ లభిస్తే తమకు సకల శుభాలు, సిరిసంపదలూ కలుగుతాయని భక్తులు నమ్మకంగా భావిస్తారు. ఈ నాణేలను సొంతం చేసుకునేందుకు భారీగా భక్తులు తరలి వస్తున్నారు. మూడు రోజుల పాటు అమ్మవారి ఖజానాను పంపిణీ చేయనున్నారు. ఈ నెల 11వ తేదీ వరకు కాయిన్స్ పంపిణీ కొనసాగనుందని ఆలయ కమిటీ పేర్కొంది.

దీపావళి వేళ ఎగిసిపడిన నిప్పురవ్వలు - హైదరాబాద్‌లో పలుచోట్ల అగ్నిప్రమాదాలు

హైదరాబాద్: దీపావళి పండుగ వేళ హైద రాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో అగ్నిప్ర మాదాలు జరిగాయి. టపాసుల నిప్పు రవ్వలు పడి అగ్గి రాజుకుంది. ప్రమాదాల్లో ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోయినా, రూ.లక్షల మేర ఆస్తి నష్టం సంభవించిందని బాధితులు వాపోయారు. హైదరాబాద్ అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధి బేగంబజార్‌లోని ఓ భవనంలో ఆదివారం రాత్రి మంటలు చెలరేగాయి. బాణాసంచా నిప్పు రవ్వలు పడి మంటలు వ్యాపించాయి.భారీగా మంటలు ఎగిసిపడి పొగలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధి జీడిమెట్లలోని ఓ స్క్రాప్ దుకాణంలోనూ అగ్నిప్రమాదం సంభవించింది.



బాణాసంచా కాల్చుతుండగా నిప్పులు ఎగిరిపడి మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదం ధాటికి షాపులోని స్క్రాప్ అంతా అగ్నికి ఆహుతైంది. రెండు ఫైర్ ఇంజిన్ల సాయంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.డెకరేషన్ గోదాంలో చెలరేగిన మంటలురం గారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి పీఎస్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి ఓల్డ్ విలేజ్‌లోని హనుమాన్ దేవాలయం సమీపంలో ఇళ్ల మధ్య ఏర్పాటు చేసిన డెకరేషన్ గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాంలో మంటలు వ్యాపించడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఇళ్ల మధ్యలో డెకరేషన్ గోదాం ఏర్పాటు చేయడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సికిం ద్రాబాద్ పరిధి బండిమెట్ మారుతి వీధిలోని 'సాయి బాలాజీ డిస్ట్రిబ్యూటర్ డ్రగ్ మార్ట్'లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అగ్నిమా పక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చా రు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఆస్తి నష్టాన్ని ఇంకా అంచనా వేయాల్సి ఉంది. అగ్నిప్రమాదంపై విచారణ కొనసాగుతోందని అధికారులు తెలిపారు.పేపర్? ప్లేట్స్? తయారీ కంపెనీలో భారీ అగ్నిప్రమాదంకూకట్‌పల్లిలోని ఆస్బెస్టాస్ కాలనీలోనూ భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పేపర్ ప్లేట్స్, టీ కప్పుల తయారీ కంపెనీలో సోమవారం తెల్లవారుజా మున మంటలు చెలరేగాయి. దీంతో పక్కనే ఉన్న నెయ్యి, కుర్‌కురే, హల్దీరామ్ స్టాక్ గోదాములకు ఒక్కసారిగా మంటలు వ్యాపించి ఎగిసిపడ్డాయి. ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు ఈ అగ్నిప్రమాదాల వల్ల రూ.లక్షల్లో ఆస్తి నష్టం జరిగిందని బాధితులు వాపోతున్నారు.

ప్రొ.జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీ వీసీ జానయ్యపై లైంగిక వేధింపులు మహిళా కమిషన్ నోటీసులు జారీ

హైదరాబాద్ :తనను లైంగికంగా వేధించాడని ప్రొ.జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీ వీసీ అల్దాస్ జానయ్యపై మహిళా ప్రొఫెసర్ చేసిన ఫిర్యాదుపై విచారణ మొదలైంది. ఈ విషయంలో వివరణ ఇచ్చేందుకు ఈ నెల 12న విచారణకు రావాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నోటీసులు జారీచేసింది.ఫిర్యాదు చేసినా న్యాయం జరగటం లేదుపీజేటీఏయూ వీసీ ప్రొఫెసర్ జానయ్య తనను లైంగికంగా వేధించారని యూనివర్సిటీలో పని చేసి నిజామాబాద్‌కు బదిలీ అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆరోపించారు. శనివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ వీసీపై తీవ్ర ఆరోపణలు చేశారు. వీసీ ఈ సంవత్సరం జనవరి నుంచి తరచూ తనతో అనుచితంగా ప్రవర్తించారని, అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని, అర్ధరాత్రి ఫోన్స్? చేయడం, ఏకాంతంగా కలవాలని ఒత్తిడి చేశారని తెలిపారు.గత జనవరి 1న పీహెచ్‌డీ



డిప్యుటేషన్ పొడిగింపు అనుమతి కోసం యూనివర్సిటీకి వెళ్తే తనని అసౌకర్యానికి గురిచేశారని, తనకు ఎదురైన పరిస్థితిని యూనివర్సిటీ అధికారులతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగటం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్పందించి స్వతంత్ర కమిటీతో సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.తక్షణమే పదవి నుంచి తొలగించాలిఆరోపణల నేపథ్యంలో వీసీ ప్రొఫెసర్ జానయ్యపై చర్యలు తీసుకోవాలని వర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది సంఘాలు రెండురోజులుగా ఆందోళనలు చేపట్టాయి. విశ్వవిద్యాలయంలో మహిళా ప్రొఫెసర్‌కు న్యాయం చేయాలంటూ ఇవాళ కూడా భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం, నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ఆందోళనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాధిత మహిళా ప్రొఫెసర్‌కు న్యాయం చేయాలని, ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. విచారణ పారదర్శకంగా జరిగేందుకు వైస్ ఛాన్సలర్ జానయ్యను తక్షణమే పదవి నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జానయ్యకు కొందరు ఉద్యోగుల మద్దతుమరోవైపు వీసీ అల్దాస్ జానయ్యపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని రెండురోజుల క్రితం వర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్, ఎంప్లాయిస్ అసోసియే షన్ సభ్యులు పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి బదిలీ చేశారనే అక్కసుతోనే, వీసీపై ఆరోపణలు చేశారని తెలిపారు.

పోచారంలో కల్తీ పాల తయారీ కేంద్రంపై పోలీసుల దాడి.. వ్యాపారి అరెస్ట్



హైదరాబాద్, నవంబర్ 09: నగరంలో కల్తీ పాలు సరఫరా చేస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా ఆరోగ్య శాఖ అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మండలం పోచారంలోని పాల తయారీ కేంద్రంపై సోమవారం అధికారులతో కలిసి పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భ ంగా భారీగా కల్తీ పాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పాల వ్యాపారిని అరెస్ట్ చేశారు. పాల తయారీ కేంద్రంలోని యంత్రాలను సీజ్ చేశారు.పాల వ్యాపారిని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను వినియోగించి.. ఈ కల్తీ పాలను తయారు చేస్తున్నట్లు తమ విచారణలో పాల వ్యాపారి వెల్లడించారని పోలీసులు తెలిపారు. ఈ కల్తీ పాలను హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నట్లు వెల్లడించాడని పోలీసులు చెప్పారు.

హైదరాబాద్ విద్యార్థి ఆత్మహత్య కేసులో కీలక మలుపు.



హైదరాబాద్, నవంబర్ 9: నగరంలోని ఎస్ఆర్ నగర్‌కు చెందిన ఓ హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థి ఆత్మహత్య కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. తాను చేసిన తప్పును అంగీకరించినప్పటికీ.. ప్రిన్సిపల్, లెక్చరర్ వేధిస్తున్నారని మనస్తాపం చెందిన విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడినట్లు తోటి విద్యార్థులు, కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు ప్రిన్సిపల్, లెక్చరర్లను అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే..కుటుంబసభ్యులు, తోటి విద్యార్థుల కథనం ప్రకారం.. భాను ప్రసాద్ రెడ్డి అనే యువకుడు.. హైదరాబాద్‌లోని ఓ హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజ్‌లో కోర్సు తీసుకుంటున్నారు. కాగా.. భాను ప్రసాద్ సరదాగా.. ఓ మహిళా లెక్చరర్ ఫొటోను ఏఐని వినియోగించి మార్ఫింగ్ చేశారు. ఇది తెలుసుకున్న ఆ లెక్చరర్ విద్యార్థి నుంచి ఫోన్ స్వాధీనం చేసుకుని.. ప్రిన్సిపల్ చంద్రమోహన్‌కు అందజేశారు. దీంతో పశ్చాత్తాపం చెందిన భానుప్రసాద్.. తన తప్పును అంగీకరించి మహిళా లెక్చరర్, ప్రిన్సిపల్‌ను క్షమాపణ కోరారు. అయినా సరే.. ప్రిన్సిపల్ చంద్రమోహన్, మరో లెక్చరర్ భాస్కర్.. ఫోన్ తిరిగి ఇవ్వకుండా వారం రోజులుగా అట్టిపెట్టుకోవడం, దూషిస్తుండడంతో తీవ్ర మనస్తాపానికి గురైన భాను ప్రసాద్ రెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డారని తోటి విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రిన్సిపల్, లెక్చరర్‌ను అరెస్ట్ చేసి.. కోర్టులో హాజరుపరచగా.. జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

భర్త చనిపోతే భార్యకు పింఛను - దివ్యాంగ, గీత, డయాలసిస్ మొదలైన బాధితులకు భారీ ఊరట!

హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం ఆసరా పింఛన్ల బదిలీ ప్రక్రియలో ఒక చారిత్రాత్మక మార్పును తీసుకొచ్చింది. పింఛను పొందుతున్న వ్యక్తి మరణిస్తే, ఆ పింఛనును వారి జీవిత భాగస్వామి పేరుకు మార్చే ప్రక్రియను సులభతరం చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గతంలో పింఛను పొందుతున్న భర్త మరణిస్తే ఆయన భార్యకు వితంతు పింఛను రావడానికి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. కార్యాలయాల చుట్టూ తిరగడం, అధికారుల పరిశీలన వంటి కారణాల వల్ల నెలల సమయం పట్టేది.ఇక నుంచి ఆ సమస్య లేకుండా ఆదేశాలు జారీచేసింది. ఇప్పటివరకు వృద్ధాప్య పింఛను పొందుతున్న భర్త మరణించిన సందర్భంలో అతని భార్యకు మాత్రమే పింఛను మంజూరు పొందే నిబంధన ఉండేది. దీనిని దివ్యాంగులు, గీత, చేనేత



కార్మికులు, డయాలసిస్, హెచ్ఐవీ, ఫైలేరియా పింఛనుదారులకు కూడా విస్తరించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీని ప్రకారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.దివ్యాంగ, గీత, చేనేత, ఇతర వర్గాలలో పింఛను పొందుతూ తమ భర్తలను కోల్పోయిన మహిళలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారికి మద్దతుగా తక్షణ పింఛను సహాయం అందించాలని కోరుతూ సెర్ప్? సీఈఓ దివ్యా దేవరాజన్ ఇటీవల ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వీటిని తక్షణమే ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.భర్త మృతి చెందిన తర్వాత భార్యకు పింఛనుదివ్యాంగ, గీత, చేనేత కార్మికులు, డయాలసిస్, హెచ్ఐవీ, ఫైలేరియా వర్గాల కింద మరణించిన పింఛనుదారుడి భార్య వయస్సు 57 సంవత్సరాల కంటే తక్కువగా ఉంటే, వితంతు పింఛను ఇవ్వడం జరుగుతుంది. ఆమెకు 57 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉంటే వృద్ధాప్య పింఛను మంజూరు చేస్తారు.ద్వి, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ, మరణించిన పింఛనుదారుని ఆధార్ కార్డు, మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు సమర్పించాలి. సంబంధిత అధికారులు పత్రాలను పరిశీలిస్తారు. చేయూత పోర్టల్‌లో వివరాలను నమోదు చేసి, అర్హతను నిర్ధరిస్తారు. ఆ తర్వాత పింఛను మంజూరు చేస్తారు.

జనరల్ న్యూస్

వచ్చేశాడ్రోయ్.. 3వ వన్డేలోకి భోటా ప్యాకెట్ ఎంట్రీ.. ఎవరు తప్పుకున్నారంటే?



న్యూజిలాండ్‌తో జరిగిన వెల్లింగ్టన్ వన్డేలో భారత జట్టు అనూహ్యమైన పరిస్థితులను ఎదుర్కొంది. కేవలం 135 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడంలో కూడా టీమిండియా తీవ్రంగా తడబడింది. పేసర్లకు విపరీతమైన బౌన్స్ లభించిన ఆ పిచ్‌పై బ్యాటింగ్ చేయడం సవాలుగా మారింది. ఈ క్రమంలో, అక్షర్ పటేల్‌ను ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు పంపడంపై అనేక ప్రశ్నలు తలెత్తాయి. అక్షర్ పటేల్ 17 బంతులు ఎదుర్కొని అసౌకర్యంగా కనిపించి, పేసర్ మాథ్యూ ఫిషర్ బౌలింగ్‌లో అనవసరపు రాంప్ షాట్ ఆడి డీప్ థర్డ్ మ్యాన్ వద్ద క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. చివరికి, భారత్ ఏడు వికెట్లు కోల్పోయి 113 పరుగుల వద్ద ఉన్నప్పుడు వర్షం కారణంగా ఆట నిలిచిపోయింది. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం టీమిండియా నాలుగు పరుగుల స్వల్ప తేడాతో విజయం సాధించింది.

ఈ మ్యాచ్ అనంతరం జట్టు కూర్పు, బ్యాటింగ్ ఆర్డర్‌పై మాజీ క్రికెటర్ల మధ్య ఆసక్తికరమైన చర్చ జరిగింది. క్రిక్‌బజ్ షోలో మాట్లాడిన అంబటి రాయుడు, అక్షర్ పటేల్ బ్యాటింగ్ స్థానంపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితులలో అక్షర్ పటేల్ ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి సిద్ధంగా లేడని తాను భావిస్తున్నానని రాయుడు అన్నారు. అతను ఆరో లేదా ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తే జట్టుకు మరింత ఉపయోగకరంగా ఉంటాడని ఆయన అభిప్రాయపడ్డారు. నెంబర్ ఫైవ్ స్థానంలో పేస్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం ఉన్న పూర్తి స్థాయి బ్యాటర్ అవసరమని రాయుడు నొక్కిచెప్పారు. ప్రస్తుత వన్డే సిరీస్‌లో నమన్ ధీర్ ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయడం లేదు కాబట్టి, అతని స్థానంలో ఇషాన్ తీసుకోవాలని రాయుడు సూచించారు.

అయితే, అంబటి రాయుడు చేసిన ఈ ప్రతిపాదనను మురళీ కార్తీక్ తీవ్రంగా వ్యతిరేకించారు. నమన్ ధీర్ బ్యాటింగ్ టైమింగ్ ఎంతో అద్భుతంగా ఉంటుందని కార్తీక్ ప్రశంసించారు. మరోవైపు, ఇషాన్ కిషన్ సహజ స్థానం నెంబర్ త్రీ అని మురళీ కార్తీక్ గుర్తు చేశారు. ప్రస్తుతం భారత జట్టులో నెంబర్ త్రీలో విరాట్ కోహ్లీ, నెంబర్ ఫోర్‌లో వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, నెంబర్ ఫైవ్‌లో కేఎల్ రాహుల్ వంటి కీలక ఆటగాళ్లు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇషాన్ కిషన్‌ను నెంబర్ సిక్స్‌లో ఆడించడం పూర్తిగా సమయం వృథా అని కార్తీక్ కుండబద్దలు కొట్టారు. ఇషాన్ కిషన్ ఓపెనర్‌గానైనా ఆడాలి లేదా నెంబర్ త్రీలోనైనా ఆడించాలి తప్ప, లోయర్ ఆర్డర్‌లో ఆడే బ్యాటర్ అయితే కాదని కార్తీక్ తన అభిప్రాయాన్ని బలంగా వ్యక్తం చేశారు.

మూడో వన్డేకు సంబంధించి, నమన్ ధీర్‌నే కొనసాగించాలని మురళీ కార్తీక్ సూచించారు. ఒకవేళ టీమిండియా ఈ సిరీస్‌ను గెలిస్తేనే,

ఇలాంటి బాస్ ఉంటే పండగే పండగ..! ధంతేరస్ రోజున ఉద్యోగులకు లక్షల రూపాయల కానుక!



సూరత్: దీపావళి పండుగ వేళ గుజరాత్‌లో ఓ వ్యాపారవేత్త తన ఉద్యోగులకు ఇచ్చిన బహుమతి ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పండుగను ఉద్యోగులు కూడా ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఏకంగా ఒక్కొక్కరికి రూ.88 వేల చొప్పున నగదును బోనస్‌గా అందజేశారు. ఈ ఉదారతతో ఉద్యోగులు ఆనందంలో మునిగిపోయారు. గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన వస్త్ర వ్యాపారవేత్త రామ్‌స్వరూప్ ముండ్ ధంతేరస్ సందర్భంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. తన వద్ద పనిచేస్తున్న సుమారు 21 మంది ఉద్యోగులకు భారీ మొత్తంలో నగదును పంపిణీ చేశారు. రూ.500, రూ.200, రూ.100, రూ.50, రూ.20, రూ.10 నోట్ల కట్టలను ఉద్యోగులకు అందించారు. ఒక్కొక్క ఉద్యోగికి రూ.88 వేల చొప్పున ఇవ్వడంతో మొత్తం మీద సుమారు రూ.18.48 లక్షలను బోనస్‌గా పంపిణీ చేసినట్లయింది.రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లాకు చెందిన రామ్‌స్వరూప్ ముండ్.. అందరూ దీపావళిని సంతోషంగా, సుసంపన్నంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ఈ బహుమతులు అందించినట్లు తెలిపారు. డబ్బు అందుకున్న ఓ మహిళా ఉద్యోగి భావోద్వేగానికి గురవడం అక్కడున్న వారిని కదిలించింది.

ఇక్కడ మరో విశేషం ఏమిటంటే.. ఇది ఒక్క ఏడాదికే పరిమితమైన కార్యక్రమం కాదు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన ప్రతి ధంతేరస్ సందర్భంగా తన ఉద్యోగులకు ఇలా నగదు బహుమతులు అందిస్తున్నారు. వ్యాపారంలో తనకు తోడుగా నిలిచే ఉద్యోగుల సంతోషాన్ని కూడా తన బాధ్యతగా భావిస్తూ ఆయన చేస్తున్న ఈ పని ఇప్పుడు ప్రశంసలు అందుకుంటోంది. నిజమైన పండుగ సంతోషం అంటే మనతో పాటు పనిచేసే వారినీ ఆనందంగా ఉంచడమేనని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.

కోహ్లీ, రూట్ కాదు.. అశ్విన్ ఫేవరెట్ ఐదుగురు బ్యాటర్లు వీళ్లే

టీమిండియా మాజీ స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రస్తుత క్రికెట్‌లో తనకు నచ్చిన ఐదుగురు బ్యాటర్ల పేర్లు వెల్లడించాడు. ఈ జాబితాలో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, వెస్టిండీస్, సౌతాఫ్రికా జట్లకు చెందిన ఆటగాళ్లకు చోటు దక్కింది. అయితే ఈ ఐదుగురిలో ఒకరు మినహా మిగిలిన నలుగురూ తమ జట్లకు కెప్టెన్లుగా వ్యవహరిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. విరాట్ కోహ్లీ, జో రూట్ పేర్లను పరిగణనలోకి తీసుకోవడం లేదని ముందే చెప్పిన అశ్విన్, ఆ తర్వాత తన ఫేవరెట్ ఐదుగురిని ఎంపిక చేశాడు.

అశ్విన్ ఫేవరెట్ ఐదుగురు బ్యాటర్లు వీళ్లే

సోనీ స్పోర్ట్స్ కార్యక్రమంలో మాట్లాడిన అశ్విన్ తన ఫ్యాబ్-5 జాబితాను ప్రకటించాడు. ఇందులో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఇంగ్లండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్, ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్, వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్, సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా ఉన్నారు. వీరిలో ట్రావిస్ హెడ్ మినహా మిగిలిన నలుగురూ తమ జాతీయ జట్లకు కెప్టెన్లుగా ఉన్నారు. ప్రస్తుత క్రికెట్‌లో వీరు చూపిస్తున్న ప్రదర్శన, ఆటతీరును దృష్టిలో పెట్టుకుని అశ్విన్ ఈ ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.కోహ్లీ, రూట్ పేర్లను పక్కన పెట్టిన అశ్విన్‌తన ఎంపిక గురించి చెబుతూ.. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ, జో రూట్‌ను చేర్చడం లేదని అశ్విన్ స్పష్టం చేశాడు. ఆ తర్వాత మొదట శుభ్‌మన్ గిల్ పేరును చెప్పాడు. అనంతరం హ్యారీ బ్రూక్, ట్రావిస్ హెడ్‌లను ఎంపిక చేశాడు. నాలుగో స్థానంలో షాయ్ హోప్‌కు చోటిచ్చాడు. అతడు ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడని, టీ20లతో పాటు ఇతర ఫార్మాట్లలోనూ రాణిస్తున్నాడని అశ్విన్ ప్రశంసించాడు. చివరగా టెంబా బవుమాను



ఎంపిక ం తన జాబితాలో ప్రత్యేకమైన నిర్ణయమని చెప్పాడు.

బవుమాపై అశ్విన్ ప్రత్యేక ప్రశంసలు

టెంబా బవుమా ఎంపిక గురించి అశ్విన్ మాట్లాడుతూ.. టెస్టుల్లో అతడు అద్భుతంగా ఆడుతున్నాడని, కెప్టెన్‌గా కూడా మంచి ఫలితాలు సాధిస్తున్నాడని పేర్కొన్నాడు. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సౌతాఫ్రికా గెలుచుకోవడంలో అతడి కెప్టెన్సీ కీలకమని ప్రశంసించాడు. ఇటీవల వన్డేల్లోనూ సెంచరీ సాధించాడని గుర్తుచేశాడు. 2027 వన్డే ప్రపంచకప్‌లో బవుమా నాయకత్వంలో దక్షిణాఫ్రికా ఎలా ఆడుతుందో చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపాడు. దీంతో అశ్విన్ జాబితాలో బవుమాకు ఎందుకు చోటిచ్చాడో స్పష్టమైంది

రూ.123కే జియో రీఛార్జ్‌ప్లాన్.. 28 రోజుల వ్యాలిడిటీ.. అన్‌లిమిటెడ్ కాల్స్!



మీరు ప్రతి నెలా మీ మొబైల్ రీఛార్జ్ కోసం ఎక్కువ డబ్బు ఖర్చు చేయకూడదనుకుంటే, రిలయన్స్ జియో రూ.123 ప్రీపెయిడ్ ప్లాన్ మీకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ప్లాన్ 28 రోజుల వ్యాలిడిటీతో కాలింగ్, డేటా, నామీ వంటి ప్రయోజనాలను అందిస్తుంది. కానీ రీఛార్జ్ చేసే ముందు, ఒక ముఖ్యమైన విషయం తెలుసుకోవడం ముఖ్యం. ఈ ప్లాన్ ప్రతి జియో యూజర్ కోసం కాదు. ఇది ప్రత్యేకంగా జియో ఫోన్ వినియోగదారులకు మాత్రమే అనుకూలంగా ఉంటుంది. మీ వద్ద జియో ఫీచర్ ఫోన్ ఉండి, తక్కువ ఖర్చుతో కాలింగ్ ఉపయోగించుకోవాలనుకుంటే ఈ ప్లాన్ అందిస్తుందో తెలుసుకుందాం.జియో రూ.123 ప్లాన్‌లో మీకు ఏమి లభిస్తుంది?ఈ రిలయన్స్ జియో ప్రీపెయిడ్ ప్లాన్ ధర రూ.123, దీనికి 28 రోజుల వ్యాలిడిటీ ఉంటుంది. అంటే, రీఛార్జ్ చేసిన తర్వాత మీరు సుమారు నాలుగు వారాల పాటు దీని ప్రయోజనాలను పొందవచ్చు. డేటా విషయానికి వస్తే.. ఈ ప్లాన్‌తో కంపెనీ రోజుకు 500వీడీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. 28 రోజులకు మీకు మొత్తం 14+డీ డేటా లభిస్తుంది. మీరు తేలికపాటి ఇంటర్నెట్ బ్రౌజింగ్ చేసినా, సందేశాలు పంపినా, లేదా అవసరమైనప్పుడు ఆన్‌లైన్ సేవలను ఉపయోగించినా ఈ డేటా ఉపయోగకరంగా ఉంటుంది.యితే రోజువారీ 500వీడీ డేటా పరిమితి అయిపోయిన తర్వాత, ఇంటర్నెట్ వేగం 64ఖఎజూంకి పడిపోతుంది. దీనివల్ల అధిక వేగవంతమైన ఇంటర్నెట్ అవసరమయ్యే పనులను చేయడం కష్టంగా ఉంటుంది. అపరిమిత కాల్స్, 300 నామీల ప్రయోజనం: ఈ ప్లాన్ కేవలం డేటాను మాత్రమే కాకుండా, కాల్స్, మెసేజింగ్‌ను కూడా అందిస్తుంది. వినియోగదారులు లోకల్, ూణ నంబర్లకు అపరిమితంగా కాల్స్ చేసుకోవచ్చు. అదనంగా, ఈ ప్లాన్ చెల్లుబాటు కాలంలో మొత్తం 300 నామీ మెసేజ్‌లు కూడా అందుబాటులో ఉంటాయి. అందుకే మీరు మీ ఫోన్‌ను ప్రధానంగా కాల్స్ చేయడానికి, ముఖ్యమైన మెసేజ్‌లు పంపడానికి ఉపయోగిస్తుంటే, ఈ ప్లాన్ మీకు ఉపయోగకరంగా ఉండవచ్చు. అయితే రీఛార్జ్ చేసే ముందు మీ నంబర్‌కు ఈ ప్లాన్ అందుబాటులో ఉందో లేదో, ప్రస్తుత నిబంధనలను తప్పకుండా తనిఖీ చేసుకోండి. జియోసావన్, జియోటీవీకి కూడా యాక్సెస్: కంపెనీ రూ.123 ప్లాన్‌తో పాటు మరో రెండు అదనపు ప్రయోజనాలను కూడా అందిస్తోంది. వీటిలో జియోసావన్, జియోటీవీకి యాక్సెస్ కూడా ఉంది. దీని ద్వారా వినియోగదారులు సంగీతం వినవచ్చు. అందుబాటులో ఉన్న టీవీ కంటెంట్‌ను చూడవచ్చు. అయితే, ఈ సేవల

వీరూ కొడుకుపై పాక్ స్పిన్నర్ ప్రతాపం.



వికెట్ తీసి మరీ సెండాఫ్ ఇచ్చిన పాక్ బౌలర్

పాకిస్థాన్‌తో మ్యాచ్ అంటే భారత క్రికెట్‌లో ఎప్పుడూ ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. అలాంటి హై-వోల్టేజ్ పోరులో టీమిండియా యువ ఆటగాడు ఆర్యవీర్ సెహ్వాగ్‌కు చేదు అనుభవం ఎదురైంది. భారత మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కుమారుడైన ఆర్యవీర్.. అండర్-19 ఆసియా కప్ మ్యాచ్‌లో 22 పరుగులకే ఔటయ్యాడు. అతడి వికెట్ తీసిన పాక్ స్పిన్నర్ నిఖాబ్ షఫీక్ మైదానంలోనే ఘాటుగా సెండాఫ్ ఇచ్చాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది.ఆరంభంలోనే కష్టాలుఒమన్‌లోని అల్ అమరత్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా భారత్, పాకిస్థాన్ అండర్-19 జట్ల మధ్య ఈ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే పాక్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో భారత బ్యాటర్లు పరుగులు సాధించడానికి ఇబ్బంది పడ్డారు. కెప్టెన్ లక్ష్య రాయ్‌చందానీ ఖాతా తెరవకుండానే వెనుదిరిగాడు. వికెట్ కీపర్ బ్యాటర్ వీకే వినీత్ 8 పరుగులకే ఔటయ్యాడు. దీంతో భారత్ ఆరంభంలోనే ఒత్తిడిలో పడింది.భారీ షాట్‌కు ప్రయత్నించి క్యాచ్ ఇచ్చిన ఆర్యవీర్ఈ పరిస్థితుల్లో క్రీజులో ఉన్న ఆర్యవీర్ సెహ్వాగ్‌పై జట్టు ఆశలు పెట్టుకుంది. అయితే పాక్ బౌలర్లను ఎదుర్కొంటూ అతను వేగంగా పరుగులు చేయలేకపోయాడు. నిఖాబ్ షఫీక్ వేసిన 17వ ఓవర్‌లో బంతిని బౌండరీ దాటించేందుకు ఆర్యవీర్ స్వీప్ షాట్ ఆడాడు. కానీ బంతి బ్యాట్‌కు సరిగ్గా తగలకపోవడంతో డీప్ మిడ్ వికెట్‌లో ఉన్న మహమ్మద్ సయ్యమ్ క్యాచ్ అందుకున్నాడు. దీంతో 40 బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్సర్‌తో 22 పరుగులు చేసిన ఆర్యవీర్ ఇన్నింగ్స్ ముగిసింది.

పతనమవుతున్న బంగారం, వెండి ధరలు.. తులం ఎంతంటే..

ప్రతి రోజు బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల గత రెండు, మూడు రోజుల నుంచి బంగారం, వెండి ధరలను చూస్తే భారీగా తగ్గుముఖం పడుతున్నాయి. తాజాగా నవంబర్ 9న తులం బంగారం ధర రూ.1,43,560 వద్ద కొనసాగుతోంది. అయితే ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. అయితే ప్రతి రోజు ఉదయం 10 నుంచి 11 గంటల మధ్యన బంగారం, వెండి ధరలు అప్‌డేట్ అవుతుంటాయి.

ధంతేరస్ పండుగ సందర్భంగా బంగారం, వెండి కొనుగోలు చేసే వినియోగదారులకు మంచి అవకాశం లభించింది. ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. మార్కెట్ పతనం విలువైన లోహాల ధరలను తగ్గించడంతో బంగారం, వెండి ధరలు కొనుగోళ్లు పెరిగాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,560 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,31,590 వద్ద ట్రేడవుతున్నాయి. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,560 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,31,590 వద్ద ట్రేడవుతున్నాయి. ఢిల్లీలో 24 క్యారెట్ల 10



గ్రాముల బంగారం ధర రూ.1,43,590 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,31,740 వద్ద ట్రేడవుతున్నాయి.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,560 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,31,590 వద్ద ట్రేడవుతున్నాయి.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,560 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,31,590 వద్ద ట్రేడవుతున్నాయి. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,560 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,31,590 వద్ద ట్రేడవుతున్నాయి.కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,560 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,31,590 వద్ద ట్రేడవుతున్నాయి.

ఇక వెండి ధరల విషయానికొస్తే.. కిలో వెండి ధర రూ.2,04,900 వద్ద ట్రేడవుతోంది.



నాగదుర్గ మజాకా.. తీన్మార్ డ్యాన్స్‌తో అదరగొట్టింది..

ప్రియదర్శి హీరోగా, సోషల్ మీడియా సెన్సేషన్ నాగదుర్గ నాయికగా సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న 'ఇడుపు కాయితం'. వచ్చే నెల 11న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ చిత్రం నుంచి తాజాగా 'బారాత్ బీట్' మాస్ సాంగ్ విడుదలయ్యింది. కొత్త పెళ్లికూతురు గెటప్‌లో నాగదుర్గ వేసిన ఎనర్జిటిక్ తీన్మార్ స్టెప్స్ ప్రస్తుతం యూట్యూబ్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.సోషల్ మీడియాలో ఫోక్ సాంగ్స్ ద్వారా విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది నాగదుర్గ. ఇప్పటివరకు ఎన్నో పాటలలో కనిపించిన ఆమె ఇప్పుడు వెండితెరపై కథానాయికగా సందడి చేసేందుకు రెడీ అయ్యారు. ప్రియదర్శి హీరోగా, నాగదుర్గ కథానాయికగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఇడుపు కాయితం. తెలంగాణ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమా పై ఇప్పటికే మంచి క్యూరియాసిటీ నెలకొంది. ఇదివరకు విడుదలైన పాటలు అటు యూట్యూబ్, ఇటు సోషల్ మీడియాలో దుమ్మురేపాయి. ఇక ఈ మూవీ పోస్టర్స్, గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలోనే దీపావళి సందర్భంగా ఈ సినిమాను మంచి మాస్ సాంగ్ రిలీజ్ చేసింది చిత్రయూనిట్. ఇందులో ఎప్పటిలాగే నాగదుర్గ డ్యాన్స్ ఇరగదీసింది. పెళ్లైన తర్వాత సాగే బరాత్ లో ప్రియదర్శికి ఝలక్ ఇచ్చింది. సాంప్రదాయ పట్టు చీర ధరించి, తలపై తలపాగాతో కొత్త పెళ్లికూతురిగా నాగదుర్గ వేసిన మాస్ తీన్మార్ స్టెప్స్ యూత్ విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు 'సుకుమార్ రైటింగ్స్' , 'బన్నీ వాస్' సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. వంప్రియదర్శి హీరోగా, సోషల్ మీడియా సెన్సేషన్ నాగదుర్గ నాయికగా సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న 'ఇడుపు కాయితం'. వచ్చే నెల 11న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ చిత్రం నుంచి తాజాగా 'బారాత్ బీట్' మాస్ సాంగ్ విడుదలయ్యింది. కొత్త పెళ్లికూతురు గెటప్‌లో నాగదుర్గ వేసిన ఎనర్జిటిక్ తీన్మార్ స్టెప్స్ ప్రస్తుతం యూట్యూబ్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.శీరెడ్డి దొండపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సురేశ్ బొబ్బిలి అందించిన అదిరిపోయే జానపద బీట్స్, డ్రమ్స్ మోతకు తగ్గట్టుగా నాగదుర్గ చేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ పర్ఫార్మెన్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది.పల్లెటూరి వివాహ వేడుకల వాతావరణంలో సాగే ఈ పాటలో హీరో ప్రియదర్శి, ఇతర నటీనటుల హావభావాలు కూడా చాలా సహజంగా ఉన్నాయి. ఈ మాస్ సాంగ్ విడుదలైన తక్కువ సమయంలోనే యూట్యూబ్‌లో లక్షలాది వ్యూస్‌తో దూసుకుపోతూ ట్రెండింగ్‌లో నిలిచింది. అన్ని పూర్తి చేసుకుని ఈ చిత్రం డిసెంబర్ 11, 2026న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.



రామాయణ లాగే వారణాసి కూడా.. మహేష్ బాబు సినిమా కోసం రాజమౌళి మాస్టర్

రాజమౌళి దర్శకత్వంలో , మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'వారణాసి' సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తయింది. ఈ సినిమా పోస్ట్-ప్రొడక్షన్ పనులు జరుగుతుండగా, ప్రపంచంలోని పలు భాషల్లోకి డబ్ చేస్తున్నారు. అంతేకాకుండా, ఈ చిత్రానికి ప్రపంచ స్థాయి వీఎఫ్ఎక్స్ (ఎఫీశ) మరియు ఇతర సాంకేతికతలను జోడిస్తున్నారు. వీటన్నిటితో పాటు, సినిమా పంపిణీ, ఇతర మార్కెటింగ్ ప్రక్రియలు కూడా ప్రారంభమయ్యాయి. ప్రపంచ సినిమా పరిశ్రమలోని ఒక దిగ్గజ సంస్థ 'వారణాసి' సినిమా విడుదల హక్కుల కొనుగోలుకు ఆసక్తి చూపించినట్లు సమాచారం. 'వారణాసి' ప్రపంచ సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం. భారతీయులే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు కూడా ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలతో విదేశాల్లోనూ జక్కన్న సినిమాలకు మంచి క్రేజ్ ఏర్పడింది. ఇప్పుడు వారణాసి కూడా అంతకు మించి ఆడుతుందని సినిమా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో వారణాసి సినిమా విడుదల హక్కులను కొనుగోలు చేయడానికి పెద్ద పెద్ద కంపెనీలు క్యూలో ఉన్నాయి. ముఖ్యంగా, ప్రపంచ సినీ రంగంలో గొప్ప పేరు సంపాదించిన అతిపెద్ద నిర్మాణ, పంపిణీ సంస్థ అయిన సోనీ కూడా ఈ వరుసలో ఉండడం గమనార్హం

ప్రపంచంలోనే అతిపెద్ద సినిమా నిర్మాణ, పంపిణీ మరియు ఆడియో సంస్థ అయిన సోనీ, ఇప్పుడు 'వారణాసి' సినిమా విదేశీ విడుదల హక్కులను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపింది. ఇటీవల, ఇదే సోనీ సంస్థ 'రామాయణం' అనే భారతీయ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల చేసింది. భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా సుమారు 50 వేల స్క్రీన్లలో ఈ చిత్రం విడుదల కాగా, దీనికి ప్రధాన కారణం సోనీ పంపిణీ సంస్థే. ఇప్పుడు 'వారణాసి' చిత్రాన్ని కూడా సోనీ సంస్థ పంపిణీ చేయాలని నిర్ణయించుకుంది దీనిపై ఇప్పటికే చిత్ర నిర్మాతలతో మాట్లాడి పంపిణీ హక్కులను కొనుగోలు చేయడానికి ఆసక్తిని వ్యక్తం చేసింది. ఒకవేళ సోనీ 'వారణాసి' చిత్రాన్ని పంపిణీ చేస్తే, భారతదేశంలోని మరే ఇతర సినిమాకు లేని విధంగా ఇది భారీ స్థాయిలో విడుదల అవుతుంది. 'వారణాసి' భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటి. ఈ సినిమాను భారతదేశం, అంటార్కిటికా,

సాయి పల్లవి చేతికి ఉండే ఈ మాల ప్రత్యేకత ఏంటో తెలుసా?



దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో సాయి పల్లవికి ఉన్న క్రేజ్, పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మేకప్ కంటే సహజత్వానికే ప్రాధాన్యమిస్తూ, సినిమల ఎంపికలోనూ తన దైన దారిలో వెళుతోన్న ఈ బ్యూటీకి కోట్ల మంది అభిమానులు ఉన్నారు. కేవలం అందం, అభినయంతోనే కాదు.. తన వ్యక్తిత్వంతోనూ ప్రేక్షకులు, అభిమానుల మనసులు గెల్చుకుందీ అందాల తార. సౌత్ లో నెంబర్ వన్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలుగుతోన్న సాయి పల్లవి ఏక్ దిన్ సినిమాతో బాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. అయితే ఈ సినిమా పెద్దగా ఆడలేదు. కానీ ఎప్పటిలాగే తన యాక్టింగ్ తో ఆడియెన్స్ ను మెస్మరైజ్ చేసింది లేడీ పవర్ స్టార్. ఇక ఇప్పుడు 'రామాయణ' సినిమాతో నేషనల్ వైడ్ గా ట్రెండ్ అవుతోంది సాయి పల్లవి. సీతమ్మ పాత్రలో ఆమె అందం, అభినయానికి అందరూ ముగ్ధులవుతున్నారు. సినిమాల సంగతి పక్కన పెడితే.. ఇతర సెలబ్రిటీలతో పోలిస్తే సాయి పల్లవి లైఫ్ స్టైల్ కూడా చాలా డిఫరెంట్ గా ఉంటుంది. స్టార్ సెలబ్రిటీ అయినా సింపుల్ గా ఉంటుందీ అందాల తార. అలాగే ఆమెకు దైవ చింతన ఎక్కువ. ఇదిలా ఉంటే కెరీర్ మొదటి నుంచే సాయి పల్లవి చేతిలో ఓ రుద్రాక్ష కన్పిస్తుంటుంది. ఆన్ స్క్రీన్ అయినా, ఆఫ్ స్క్రీన్ అయినా ఈ జపమాల న్యాచురల్ బ్యూటీ చేతికి ఉండాల్సిందే. రీసెంట్ గా రామాయణ సినిమా ప్రమోషన్లలోనూ చేతిలో రుద్రాక్ష పట్టుకుని కన్పించడం అందరి దృష్టిని ఆకర్షించాలా డిఫరెంట్ గా ఉంటుంది. స్టార్ సెలబ్రిటీ అయినా సింపుల్ గా ఉంటుందీ అందాల తార. అలాగే ఆమెకు దైవ చింతన ఎక్కువ. ఇదిలా ఉంటే కెరీర్ మొదటి నుంచే సాయి చింది సాయి పల్లవి. మరి దీని వెనుక ఉన్న సీక్రెట్ ఏంటో తెలుసా?



ఇట్లు అర్జున' నాగార్జునకు బాగా నచ్చింది.

కింగ్ నాగార్జున సమర్పణలో తెరకెక్కుతున్న చిత్రం 'ఇట్లు అర్జున'. అనీష్ హీరోగా పరిచయం అవుతుండగా, అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తున్నారు. మహేష్ ఉప్పల ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. దర్శకుడు వెంకీ కుడుముల ఈ సినిమాతో నిర్మాతగా కూడా పరిచయం అవుతున్నారు. ఆయన కొత్తగా ప్రారంభించిన వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలని పెంచింది. 'ఇట్లు అర్జున' నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత వెంకీ కుడుముల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.నిర్మాతగా మీ మొదటి సినిమాగా 'ఇట్లు అర్జున' కథను ఎంచుకోవడానికి కారణమేమిటి?-ఒక మంచి కథతో నిర్మాణ రంగంలోకి రావాలని ఎప్పటి నుంచో ఉండేది. డైరెక్టర్ మహేష్ చెప్పిన ఈ కథ నాకు చాలా నచ్చింది. చాలా ఇంట్రెస్టింగ్ స్టోరీ ఇది. నా తొలి నిర్మాణానికి బాగుంటుందనిపించింది.అనీష్ మీకు ఎలా పరిచయమయ్యారు?-అనీష్ నాకు ఎప్పటి నుంచో పరిచయం. తనకి నా సినిమాలంటే ఇష్టం. నా ఆఫీస్‌కి తరచూ వస్తుండేవారు. మేము సినిమాల గురించి మాట్లాడుకుంటూ ఉండేవాళ్లం.తను సినిమా కోసం చాలా కష్టపడతాడు. ఒక రోజులో దాదాపు నటన కోసం, డ్యాన్స్ కోసం, యాక్షన్ కోసం చాలా సమయం కేటాయిస్తాడు. ఈ కథకు ఫ్రెష్ హీరో అయితే బాగుంటుందనిపించింది. ఇది మూగవాడి క్యారెక్టర్. సో, ఇదివరకు తెలిసిన క్యారెక్టర్ అయితే ఆడియన్స్ కన్విన్స్ అవుతారో లేదో తెలియదు. అందుకే ఫ్రెష్‌గా ఉంటుందని అనీష్‌ను తీసుకోవడం జరిగింది. అలాగే అనస్వరాకి కథ చెప్పాం. తనకి కూడా చాలా నచ్చింది.

-అనీష్ యాక్షన్ చాలా అద్భుతంగా చేశాడు. ఎక్కడా మేము డూప్‌ను ఉపయోగించలేదు. యాక్షన్ అంతా తనే స్వయంగా చేశాడు. అనీష్ కోసం నా డైరెక్షన్‌లో ఒక సినిమా చేసే ఆలోచన కూడా ఉంది.-ఈ సినిమాకు నేను నిర్మాతగా కొత్త, డైరెక్టర్ కొత్త, హీరో కొత్త. ఇలా అందరం కొత్తవాళ్లం కాబట్టి ఒక టీమ్ వర్క్‌లాగా ఈ సినిమా



కొత్త బాధ్యతల్లో బిగ్‌బాస్ విన్నర్ కౌశల్.. ఏకంగా అంతర్జాతీయ స్థాయిలో

అంతర్జాతీయ స్థాయిలో గత 25 సంవత్సరాలుగా విశేష గుర్తింపు, ప్రజాదరణ పొందిన ప్రతిష్టాత్మక 'మిస్ అండ్ మిస్టర్ ప్లానెట్' అంతర్జాతీయ అందాల పోటీలకు భారతదేశం, అమెరికా నేషనల్ డైరెక్టర్‌గా ప్రముఖ నటుడు, మోడల్, బిగ్‌బాస్ తెలుగు సీజన్-2 విజేత కౌశల్ మండ ఎంపిక కావడం భారతీయులందరికీ గర్వకారణమని పలువురు అభినందిస్తున్నారు. మోడలింగ్, ఫ్యాషన్, నటన రంగాల్లో సుమారు 30 సంవత్సరాల అపార అనుభవం కలిగిన కౌశల్ ఇప్పటివరకు వేలాది మోడలింగ్ షూట్స్‌లో పనిచేయడంతో పాటు, 3,000 మందికి పైగా మోడల్స్‌కు శిక్షణ అందించారు. అంతేకాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో ఫ్యాషన్ షోలు, ప్రకటనలు, అందాల పోటీలతో ఆయనకు విశేష అనుబంధం ఉంది. ఇంతటి అనుభవం, ప్రతిభ కలిగిన కౌశల్ మండకు రెండు దేశాల నేషనల్ డైరెక్టర్ బాధ్యతలు అప్పగించడం విశేషం. నేషనల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే భారతదేశంతో పాటు అమెరికాలోని ప్రతిభావంతులైన మోడల్స్‌ను గుర్తించి, వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించి, ప్రపంచ వేదికపై ఆయా దేశాలకు ప్రాతినిధ్యం వహించేలా తీర్చిదిద్దే బాధ్యతను కౌశల్ మండ చేపట్టారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా వచ్చిన అనేకమంది అభ్యర్థుల ఫొటోలు, వివరాలను పరిశీలించి, కఠినమైన స్క్రూటినీ అనంతరం ప్రతిభావంతులను ఎంపిక చేశారు.భారతదేశం తరఫున ఎంపికైనవారు:

ఈషాన్ యెల్డే (19 సంవత్సరాలు): ఆరడుగుల రెండు అంగుళాల ఎత్తు కలిగిన ఈషాన్‌ను మిస్టర్ ప్లానెట్ పోటీలకు ఎంపిక చేశారు. శారీరకంగా, మానసికంగా మోడలింగ్ రంగానికి ఎంతో అనుకూలమైన ప్రతిభ కలిగిన ఈషాన్, ఇటీవల నిర్వహించిన మిస్టర్ టీన్స్ సౌత్ ఇండియా పోటీల్లో ఫస్ట్ రన్నరప్‌గా నిలిచాడు. తన ప్రతిభ, వ్యక్తిత్వం, ఫిట్‌నెస్‌తో అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి మంచి పేరు తీసుకురాగలడనే నమ్మకంతో కౌశల్ మండ ఆయనను ఎంపిక చేశారు.అశ్రిత నీలకంఠం: హైదరాబాద్‌కు చెందిన మెడికల్ విద్యార్థిని అశ్రిత నీలకంఠంను మిస్ ప్లానెట్ పోటీలకు భారతదేశం తరఫున ఎంపిక చేశారు. ఇటీవల జరిగిన మిస్ టీన్స్ సౌత్ ఇండియా పోటీల్లో విజేతగా నిలిచిన



ఓటీటీలో లీసెంట్ సూపర్ హిట్ 'గరివిడి లక్ష్మి

ఈ ఏడాది దసరాకు చాలా సినిమాలే వచ్చాయి. రజనీకాంత్ జైలర్ 2, విజయ్ దేవరకొండ రణబాలి వంటి పెద్ద సినిమాలతో పాటు అనుపమా పరమేశ్వరన్ క్రేజీ కల్యాణం, ఆనంది గరివిడి లక్ష్మి వంటి సినిమాలు కూడా ఆడియెన్స్ ను అలరించాయి. అయితే వీటిలో గరివిడి లక్ష్మి అందరి దృష్టిని ఆకర్షించింది. ఉత్తరాంధ్ర జానపద కళారూపమైన బుర్రకథకు ప్రాణం పోసిన దిగ్గజ కళాకారిణి రెడ్డి విజయలక్ష్మి (గరివిడి లక్ష్మి) జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. తెలుగమ్మాయి ఆనంది లీడ్ రోల్ లో నటించింది. ఎలాంటి అంచనాలు లేకుండా దసరా కానుకగా రిలీజైన ఈ సినిమా సంచలన విజయం సాధించింది. జైలర్ 2, రణబాలి వంటి స్టార్ హీరోల సినిమాలను తట్టుకుని మరీ మంచి కలెక్షన్లు రాబట్టింది. గౌరి నాయుడు జమ్ము తెరకెక్కించిన గరివిడి లక్ష్మి సినిమాలో ఆనంది టైటిల్ రోల్ పాత్రలో అద్భుతంఆ నటించింది. అలాగే ఆమెతల్లి పాత్రలో సీనియర్ హీరోయిన్ రాశి తన యాక్టింగ్ తో మెప్పించారు. వీరితో పాటు వీకే నరేశ్, రాగ్ మయూర్, శరణ్య ప్రదీప్, అంకిత్ కొయ్య, మీసాల లక్ష్మణ్, కంచరపాలెం కిషోర్, కుశాలిని తదితరులు ఈ మూవీలో వివిధ పాత్రలు పోషించారు. థియేటర్లలో సంచలన విజయం సాధించిన ఈ సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో గరివిడి లక్ష్మి ఓటీటీ స్ట్రీమింగ్ కు సంబంధించి సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త వైరల్ గా మారింది.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.